# State Visit of the President of India to Bangladesh (December 15-17, 2021)

December 06, 2021

# భారత రాష్ట్రపతి బంగ్లాదేశ్ అధికారిక పర్యటన (డిసెంబర్ 15-17, 2021)

డిసెంబర్ 06, 2021

గౌరవనీయ బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ హమీద్ ఆహ్వానం మేరకు బంగ్లాదేశ్ 50వ విక్టరీ డే వేడుకలకు హాజరయ్యేందుకు భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్, 2021 డిసెంబర్ 15-17 తేదీల్లో బంగ్లాదేశ్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు.

ఈ పర్యటన సందర్భంగా, బంగ్లాదేశ్ అధ్యక్షునితో రాష్ట్రపతి ప్రతినిధి బంద స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని గౌరవనీయ Ms. షేక్ హసీనా కూడా రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి గౌరవనీయ ఎ.కె. అబ్దుల్ మోమెన్ స్వైతం రాష్ట్రపతితో భేటీ కానున్నారు.

అంతక్రితం, బంగ్లాదేశ్ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల్లో, బంగ్లాదేశ్ జాతిపిత బంగబంధు షేక్ ముజీబుర్ రహ్మాన్ శత జయంతి వేడుకల్లో అలాగే భారత్ మరియు బంగ్లాదేశ్ మధ్య దౌత్య సంబంధాలు నెలకొని 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొనేందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 2021 మార్చి 26-27 తేదీల్లో బంగ్లాదేశ్‌లో అధికారికంగా పర్యటించారు.

భారత్ అనుసరిస్తున్న 'పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్య విధానం (నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ)' యొక్క మూల స్తంభంగా బంగ్లాదేశ్ నిలుస్తోంది. భారత్ మరియు బంగ్లాదేశ్ భద్రత, సరిహద్దు నిర్వహణ మరియు రక్షణ, జల వనరులు, వాణిజ్యం, రవాణా మరియు కనెక్టివిటీ, ఆరోగ్యం, సాంస్కృతిక మరియు ప్రజా సంబంధాలు, ఇంధనం మరియు విద్యుత్ నుండి అభివృద్ధి భాగస్వామ్యం అలాగే ఉప ప్రాంతీయ సహకారంతో సహా అనేక విభిన్న రంగాల్లో ప్రగతిశీల, సమగ్రమైన మరియు గణనీయమైన సహకారాన్ని

ఇచ్చిపుచ్చుకుంటున్నాయి. కోవిడ్-19 మహమ్మారి సమయంలో నెలకొన్న సవాళ్లను పరిష్కరించడంలో ఇరు దేశాలు సన్నిహిత సహకారాన్ని అందించుకున్నాయి.

ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి చేపట్టనున్న రానున్న పర్యటన అనేది ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ఇరు దేశాల యొక్క అత్యున్నత ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. చరిత్రాత్మక మరియు సాంస్కృతిక సంబంధాలు, పరస్పర విశ్వాసం మరియు అవగాహన ఆధారంగా తమ మధ్య నెలకొన్న బహుముఖమైన మరియు తిరుగులేని భాగస్వామ్యాన్ని మరింత సుస్థిరం అలాగే బలోపేతం చేసుకోవాలన్న ఇరు దేశాల ఉమ్మడి ఆకాంక్షను కూడా ఇది పునరుద్ఘాటిస్తోంది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.